

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట
మంగళవారం 22 జూలై 2025





# ఈ నెల 25 నుండి అన్ని మండల కేంద్రాల్లో

# రేషన్ కార్డులు పంపిణీ...

- యూరియా పక్కదారి పట్టకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి.
- సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.
- భారీ వర్షాల వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా అప్రమత్తంగా వ్యవహరించాలి.

: జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





మిగతా 8లో

## వర్షాలు, వానాకాలం పంటల సాగు, సీజనల్ వ్యాధులపై అప్రమత్తత, రేషన్ కార్డుల పంపిణీ పురోగతి అంశాలపై హైదరాబాదు నుండి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్



హాజరైన ఉప ముఖ్యమంత్రి మల్లిభట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ,దనసరి అనసూయ సితక్క, వివేక్ వెంకటస్వామి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు



మిగతా 8లో

# బి ఆర్ఎస్ యువ నాయకుడి జన్మదిన వేడుకలు



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కొల్చారం మండలం బిఆర్ఎస్ మండల యువ నాయకుడు సంతోష్ రావు ఆదివారం ఏడుపాయల ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు యువ నాయకులు సంతోష్ రావు జన్మదిన సందర్భంగా యువతని దృష్టిలో ఉంచుకొని యువతకు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు ఆదివారం జరిగిన జన్మదిన వేడుకల్లో కొల్చారంలోని అన్ని గ్రామాల యువకులు పాల్గొని క్రీడా సామాగ్రి అందుకున్నారు సంతోష్ రావు మాట్లాడుతూ యువకులు మత్తుకు బానిస కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకొని క్రీడల పట్ల చురుగ్గా ఉండాలని అని తెలిపారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ కాంసెన్సీ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు పాల్గొని యువ నాయకుడికి శాలువా కప్పి సత్కరించారు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొని మత్తుకు బానిసలు కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ రాబోయే తరాలకు ఆదర్శంగా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చంద్ర గౌడ్ కొల్చారం మండలం అధ్యక్షులు గౌరీ శంకర్ భాస్కర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి డీసీఎంఎస్ చైర్మన్ రమేష్ రంగారెడ్డి వెల్మకన్నె



నవీన్ మల్లేశం ప్రభాకర్ సంతోష్ బాగా రెడ్డి పుర్రె ప్రభాకర్ ఇంద్రసేనారెడ్డి మన్సూర్ కొల్చారం మండలం యువత విభాగం అధ్యక్షులు రవితేజ రెడ్డి సోమ నర్సింహులు శ్రీకాంత్ ఆంజనేయులు రాజా గౌడ్ ఇంద్రసేనారెడ్డి వేమారెడ్డి అరికెల నాగయ్య బండి శీను వడ్ల శివకుమార్ మీడియా ప్రతినిధులు వివిధ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బడిలో ఘనంగా బోనాల ఉత్సవాలు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : స్థానిక భారత్ నగర్ లోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో శనివారం రోజున ఆషాడమాస బోనాల మహోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణ లో పాల్గొని పాఠశాల వాతావరణాన్ని పండుగలా మార్చారు. పోతరాజుల వేషధారణ లోని విద్యార్థులు డప్పు మేళ తో వివిధ రకాల నృత్యాలు చేసి అలరించారు. ఈ కార్యక్రమము నుద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ యాళ్ల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మన సంప్రదాయాలు తెలుసు కోవడము పాటించడము ద్వారా పిల్లలకు విలువలు పెరిగి సంస్కృతి పట్ల గౌరవము ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమము లో కరస్పాండెంట్ లిఖిత, ఉపాధ్యాయులు వాణి శ్రీ,, రత్నమాల,దేవిక,రేఖ,అష్నా,సమతా,శ్రీ లతా,మానుష పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల ఉత్సవాలు



దుబ్బాక,మేజర్ న్యూస్ : ఆషాడ మాసం బోనాల ఉత్సవాలను శనివారం రోజున దుబ్బాక కేంద్రంలోని మాస్టర్ మైండ్ స్కూల్ లో అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగింది. ఇందులో భాగంగా పిల్లల బోనాలు మరియు పోతరాజు వేషాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల డైరెక్టర్ లు వైవి రావు, బిట్ల యాదగిరి , దువ్వాల శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అమ్మ ఆశీస్సులతో పాడి పంటలు సమృద్ధిగా పండాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్రోళ్ల హరిబాబు , ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొల్చారంలో గ్రామ దేవతలకు ఘనంగా బోనాలు



కొల్చారం మేజర్ న్యూస్..... మెదక్ జిల్లా మండల కేంద్రం కొల్చారంలో గ్రామ దేవతలకు బోనాలు సమర్పించిన భక్తులు ఆషాఢ మాసంలో బోనాలు పండుగ తెలంగాణ రాష్ట్రంలో ఘనంగా జరుపుకుంటారు. ఈ పండుగ సాధారణంగా జూలై/ఆగస్టు నెలల్లో వస్తుంది. ఈ సంవత్సరం ఆషాఢ మాసం జూలై 6 నుండి ప్రారంభమై, ఆగస్టు 4 వరకు ఉంటుంది. బోనాలు అనేది అమ్మవారికి నైవేద్యంగా సమర్పించే ఒక పండుగ. ఇది తెలంగాణాలో ముఖ్యంగా హైదరాబాద్ లో ఎంతో ఘనంగా జరుపుకుంటారు. బోనాలు మహంకాళి అమ్మవారిని పూజించే హిందూ పండుగ. జులై 7 ఆషాడంలో వచ్చే మొదటి ఆదివారంతో బోనాలు ప్రారంభమవుతాయి. ఈ పండుగ మొదటి, చివరి రోజు ఎల్లమ్మ పోచమ్మ దుర్గమ్మ దేవతకు ప్రత్యేక పూజలు చేస్తారు. బోనం అంటే భోజనం అని అర్థం. అమ్మవారికి సమర్పించే నైవేద్యాన్ని బోనం అంటారు. స్త్రీలు ఈ పండుగను జరుపుకుంటారుకొత్త మట్టి లేదా ఇత్తడి కుండలో పాలు, బెల్లం, బియ్యం వేసి పరమాన్నం చేస్తారు. వేప ఆకులు, పసుపు, కుంకుమతో కుండను అలంకరిస్తారు. మహిళలు అందంగా ముస్తాబై తల మీద ఈ కుండను మోస్తూ ఆలయాలకు తీసుకుని వెళతారు. గ్రామ దేవతలైన ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ, పెద్దమ్మ, పోలేరమ్మ, మొదలైన రూపాలలో కాళికా దేవిని పూజిస్తారు. మహిళలు తాము సిద్ధం చేసిన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పిస్తారు. కొల్చారంలో ఆదివారం గ్రామదేవతలకు బోనాలు సమర్పించుకున్నారు కొల్చారం శివాలయం నుండి ప్రారంభమై గ్రామాల్లోని దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుని గ్రామాల్లోకి వచ్చిన ఇంటి ఆడపడుచులు బోనాలను భక్తితో అందంగా అలంకరించి బోనమెత్తి శివసత్తుల పోతరాజుల ఒగ్గు డోలు చప్పుడుతో డీజే చప్పుడుతో బోనాలని గ్రామ దేవతలకు పోచమ్మ దుర్గమ్మ ఎల్లమ్మ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలను సమర్పించుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు కుల్చారం తాజా మాజీ సర్పంచ్ రాజా గౌడ్ కొల్చారం మండలం సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్ జూలకంటి సంగమేశ్వర్ (ఆర్టీసీ) సొసైటీ చైర్మన్ నాగూర్ మనోహర్ ఉప సర్పంచ్ చెన్నయ్య చిన్న రాములు కృష్ణ అంజనీపుత్ర రాజిరెడ్డి పాంద్ర వెంకటేశం శ్రీనివాస్ వనమాల అనిల్ శ్రీధర్ తమ్మలి సంతోష్ దుర్గ ప్రసాద్ గౌడ్ రాజేందర్ గౌడ్ కిరణ్ గౌడ్ రామకృష్ణ గౌడ్ అశోక్ గౌడ్ శివ గౌడ్ జట్టబోయిన శ్రీశైలం రాజు వడ్ల శివకుమార్ వడ్ల రాజు నాగభూషణం వడ్డె రాజు ఐఎం యాదగిరి చింతల యాదగిరి చింతల బిట్ల అశోక్ వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనే అమ్మవారి దీవెనలు పొందారు.

# పోచమ్మ దుర్గమ్మ లకు బోనాలు సమర్పించిన ఆడపడుచులు

కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో భక్తిశ్రద్ధలతో గ్రామ దేవతలకు బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్న గ్రామ ప్రజలు ఈ బోనాలకు ఎంతో విశిష్టత ఉంది పురాణాల ప్రకారం ఆషాఢ మాసంలో అమ్మవారు తన పుట్టింటికి వెళ్తుందని నమ్ముతారు. అందుకే ఈ పండుగ సమయంలో పెళ్ళైన ఆడపిల్లలు తమ పుట్టింటికి వస్తారు. అమ్మవారిని తమ కూతురిగా భావించి భక్తిశ్రద్ధలతో నైవేద్యాలు చేసి సమర్పిస్తారు. ఈ తంతును గతంలో ఊరడి అనే వాళ్ళు తర్వాత కాలంలో బోనాలు పేరుగా మారింది. ఆషాడ మాసంలో వర్షాలు మొదలవుతాయి. ఒక్కసారిగా వాతావరణం చల్లబడటం వల్ల అంటు వ్యాధులు ప్రబలడం ఎక్కువగా ఉ



ంటుంది. వ్యాధులను నయం చేయమని ప్రజలు గ్రామదేవతలకు ఉత్సవాలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించడం ఆచారంగా వచ్చింది. పసుపు కలిపిన నీరు ఊరంతా చల్లుకుంటూ వేపాకులు పట్టుకుంటూ



ఊరేగింపుగా గ్రామదేవతల ఆలయాలకు తరలివెళ్ళేవాళ్ళు. ఇలా చేయడం వల్ల అమ్మవారు శాంతించి వ్యాధులు ప్రబలకుండా అడ్డుకుంటుందని ప్రజల విశ్వాసం. అందుకే ఈ బోనాలు జరుపుకుంటారు. ఇందులో ఉపయోగించే పసుపు, వేపాకులు యాంటీ యాక్సిడెంట్ లక్షణాలు కలిగి ఉన్నాయి. అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో కొల్చారం పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ లక్ష్మీరెడ్డి తోపాటు సిబ్బంది మరియు జూలకంటి సంగమేశ్వర్(ఆర్టీసీ) దుర్గ ప్రసాద్ గౌడ్ రాజిరెడ్డి కుమ్మరి నాగరాజు రాజా గౌడ్ చెన్నయ్య దేవన్న గారి శేఖర్ మనోహర్ చిన్న రాములు కృష్ణ ఆంజనేయ మిత్ర వనమాల అనిల్ శ్రీధర్ వడ్ల శివ కుమార్ వడ్ల రాజు నాగభూషణం రామకృష్ణ గౌడ్ అశోక్ గౌడ్ శివ కుమార్ గౌడ్ లక్ష్మీనారాయణ గౌడ్ వడ్డే రాజు వంశీ తమ్మలి సంతోష్ రాజేందర్ గౌడ్ చింతల యాదగిరి చింతల శేఖర్ కిరణ్ గౌడ్ గ్రామ గ్రామ ప్రజలు మరియు వివిధ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాయికోడ్ లో ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాల మహోత్సవం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ శివారులో వెలసిన శ్రీరేణుక ఎల్లమ్మకు ఆషాఢమాసం ను పురస్కరించుకుని ఆదివారం నాడు బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది,ముందుగా అమ్మవారికి అభిషేకం చేసి,ప్రత్యేక పూజాకార్యక్రమాలు గావించి,ఘటంను సమర్పించారు, అనంతరం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీరేణుక ఎల్లమ్మకు ఒడి బియ్యం పోసి నైవేద్యాలు పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు,తదనంతరం డోలు వాయిద్యాలు డప్పుచప్పుళ్ల నడుమ శివసత్తుల పునకలు,పిల్లలు,పెద్దలు,యువకుల నృత్యాల నడుమ పురవీధులగుండా ఊరేగింపుగా వచ్చి మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించారు, ఈ సందర్భంగా ఆలయ సన్నిధిలో అన్నప్రసాదా వితరణ గావించారు.

# గుడికందులలో భూ గ్యాబ్లింగు



తొగుట, మేజర్ న్యూస్ : నీతి నిజాయితీని మరిచి కాసులకు ఆశపడి సిద్ధాంతాలకు తిలోదకాలు ఇచ్చి పార్టీ పలుకుబడి ఉపయోగించుకొని అక్రమ రిజిస్ట్రేషన్ ను తప్పు దోవలో చేయించడానికి తాసిల్దార్ కల్లు కప్పి ఒక జాతీయ పార్టీ కార్యకర్త బోగస్ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ అధికారులను లో బరుచుకొని పరుచుకొని. కాసేపట్లో అయ్యే రిజిస్ట్రేషన్ ను మండల పరిధిలోని గుడి కందులలో జరిగింది. దీనిలో రెవెన్యూ అధికారులు కల్లు ఉన్న కబోదిలిగా మిగిలారు. వివరాల్లోకి వెళితే. మండల పరిధిలోని గుడికందుల గ్రామానికి చెందిన ముంద్రాది యాదయ్యకు అదే గ్రామానికి చెందిన బీరయ్య కూతురు లక్ష్మితో సుమారు 30 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి మొదటి సంతానం కూతురు రమ్య (28) రెండవ సంతానం కుమారుడు అరుణ్ జన్మించాడు. వీరు బ్రతుకుతెరువు కోసం హైదరాబాద్ లో అంబేద్కర్ నగర్లో స్క్రాప్ వ్యాపారం చేస్తూ అన్యోన్యంగా ఉంటున్న క్రమంలో యాదయ్య జీవితంలోకి అప్పటి వరంగల్ జిల్లా బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన సరిత కులం (యాదవ) దగ్గరయింది. ఈ విషయం ఆ నోట ఈ నోట ప్రచారం కావడంతో సిద్దిపేటలో యాదయ్య కులం కురుమ సరిత కులం యాదవ (గొల్ల) యాదయ్యకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. దీంతో గ్రామస్తులు ఈ పద్ధతిలో సిద్దిపేటలో పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించి 1.25.000 జరిమానా విధించారు యాదయ్యకు మర్చిపోవాలని జరిమానా విధించారు. తన కూతురు బాగు కోసం యాదయ్య మామ బిరయ చెల్లించినాడు .అయినా సహితల వ్యవహారం బ్రేకప్ కాలేదు వీరికి ఇద్దరు సంతానం కలిగారు ఈ నేపథ్యంలో సుమారు 14 సంవత్సరాల క్రితం యాదయ్య మొదటి భార్య లక్ష్మి మరణించింది. సదానంతరం సరిత యాదయ్య పేరిట ఉన్న భూమి గుడి కందులలో సర్వేనెంబర్ 878 ఆ లో ఉన్న భూమి చిన్న భార్య సరిత పేరిట రోడ్డు భాగం విలువైన భూమి గతంలోనే చేయించినాడు .సరిత ఎన్ని ఒత్తిడిలు చేసిన తనకున్న 3 మూడెకరాలకు ఒక ఎకరా 20 గంటల భూమి మాత్రమే చేయించాడు .గత సంవత్సరం యాదయ్య మరణించినాడు. గుడికందుల గ్రామానికి చెందిన ఒక జాతీయ పార్టీ కార్యకర్త యాదయ్య చిన్న భార్య సరితకు ఎలాంటి సంబంధం లేకుండా అయినా ఒక రాజకీయ పార్టీ కార్యకర్త కొండపాక తాసిల్దార్ కార్యాలయ సిబ్బందిని కుమ్ముక్కై దుద్దెడ గ్రామ నివాసినిగా ఫ్యామిలీ మెంబర్ల సర్టిఫికెట్ పొంది మీసేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని రిజిస్ట్రేషన్ టైం లో తొగుట తాసిల్దార్ కు గుడికెందుల గ్రామస్తులు ఈ తతంగాన్ని చెప్పడంతో రిజిస్ట్రేషన్ ఆగిపోయింది. ఏది ఏమైనా గ్రామస్తులు ఇచ్చిన సమాచారంతో గ్యాబ్లరింగ్ ఆగిపోయింది. గ్రామస్తులు చొరవ చూపడంతో యాదయ్య మొదటి భార్య లక్ష్మీ పిల్లలకు న్యాయము జరిగింది.

**నాకు న్యాయం చేయండి....**లక్ష్మి కుమారుడు ముంద్రాతి అరుణ్ నా తండ్రి యాదయ్య మా చిన్నమ్మ సరిత పేరిట గతంలోనే ఒక ఎకరా ఇరవై గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేయించినాడు తిరిగి మా చిన్నమ్మ మిగతా ఎకరా 20 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ కొరకు గ్రామానికి చెందిన ఒక జాతీయ పార్టీ కార్యకర్త సరిత పక్షాన నిలబడి నాకు అన్యాయం చేయాలని కంకణం కట్టుకున్నాడు. నాకు రెవెన్యూ అధికారులు గ్రామ పెద్దలు న్యాయం చేయాలని కోరుతున్నారు సదరు బీజేపీ కార్యకర్త గతంలో సీలింగ్ ల్యాండ్ ను పట్టాగా చూపించి అమ్మేసినాడు దానికి సంబంధించి త్వరలో ఆధారాలతో సహా మీడియాకు అందజేస్తానని తెలిపారు.

# వీరశైవ లింగాయత్ జంగమ మహేశ్వరుల వివాహ పరిచయ వేదిక



జహీరాబాద్ మేజర్ న్యూస్: వీరశైవ లింగాయత్ / జంగమ మహేశ్వరుల కోసం వివాహ పరిచయ వేదికను జులై 27వ తేదీ ఆదివారం రోజున జహీరాబాద్‌లోని షెట్కార్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమం విశ్వ లింగాయత్ మ్యారేజ్ బ్యూరో, మలక్‌పేట్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతోంది. ఈ సందర్భంగా మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులు పసారం శ్రీనివాస్ మాట్లాడుతూ, వివాహం కావలసిన వధూవరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు పరిచయ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. సదాశివపేట వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు గంధిగా రాజు మాట్లాడుతూ, గత 20 ఏళ్లుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో విశ్వ లింగాయత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ తరహా పరిచయ వేదికలు విజయవంతంగా నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ఈసారి కూడా వివిధ విద్యా అర్హతలతో పాటు డాక్టర్లు, ఇంజనీర్స్, పీజీ, విదేశీ సంబంధాలు అన్వేషించే వధూవరులు, రెండవ వివాహం కావలసిన వారు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. కార్యనిర్వాహక అధ్యక్షులు అనిమిశెట్టి జయప్రకాష్ మాట్లాడుతూ, వధూవరులు తమ తల్లిదండ్రులతో కలసి ఈ పరిచయ వేదికకు హాజరవ్వాలని సూచించారు. ఒకే వేదికపై అనేక మంచి సంబంధాలు కలుగే ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోట గుండప్ప, సదాశివపేట సమాజం కోశాధికారి అమరాధి రాచన్న, జిల్లా ఉపాధ్యక్షులు వీర మహేందర్ అడ్వకేట్, సమాజ సభ్యులు రాచప్ప, రమేష్, రవి, సురేష్, శేఖర్, సతీష్, రవణప్ప, షాబాద్ వీరన్న, విశ్వనాథ్, ప్రవీణ్, లోకేష్, మల్లేశం, వీరు, వైద్యనాథ్, నర్సింలు, నాగు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వివాహ పరిచయ వేదిక గోడపత్రికను ఆవిష్కరించారు.

## జంమ్గి కే గ్రామంలో అంగరంగ వైభవంగా అమ్మవారికి బోనాలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని జంమ్గి కే,గ్రామంతో పాటు రాయికోడ్ , సింగీతం, తదితర గ్రామాలలో ఆదివారం నాడు అమ్మవారికి అంగరంగ వైభవంగా బోనాల ఊరేగింపు నిర్వహించారు.ఆయా గ్రామాలలోని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మహిళలు బోనాలకు ప్రత్యేక అలంకరణ చేసి భాజ భాజంతులతో ఆటపాటలతో నృత్యాలు చేసుకుంటూ అమ్మవారి దేవాలయాల వద్ద బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా దేవాలయాల వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు బోనాల ఊరేగింపు సందర్భంగా జంమ్గి కే గ్రామంలోని హనుమాన్ మందిర్ వద్ద భజన కీర్తనల నిర్వహించి రాత్రంతా జాగరణ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు యువకులు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు

## సింగీతం గ్రామంలో ఆషాడ మాసం బోనాల సందడి

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని సింగీతం గ్రామంలో ఆదివారం నాడు ఆషాడం మాసం చివరి ఆదివారం సందర్భంగా సింగీతం గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల వేడుకలు గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. పోచమ్మ తల్లి కి మహిళాలు అమ్మవారికి పెద్ద ఎత్తున బోనలు సమర్పించారు. తరువాత అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గ్రామ లో ఉన్న దుర్గమ్మ అమ్మవారికి నిండు కలశలతో అభిషేకం చేశారు. బోనాలతో , కలశలా తో ఆషాడ మాస ఊరంత పండగ వాతావరణం తో కళకళలాడింది బోనాల కార్యక్రమంలో మహిళలు, గ్రామ ప్రజలతో పాటు



గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గడికోటలో అమ్మవారికి బోనాలు





పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : ఆషాడ మాస బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పెద్ద శంకరంపేటలోని గడికోటలో శ్రీ మహంకాళి దుర్గామాత అమ్మవారికి మహిళలు భక్తులు వైభవంగా బోనాలను సమర్పించారు.. భాజా భజంత్రీలతో ప్రత్యేకంగా అలంకరించిన బోనాలతో శ్రీ సరస్వతి శిశు మందిర్ నుండి పట్టణ ప్రరవీదుల గుండా శివసత్తులు నృత్యాలతో మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా వెళ్లి గడికోటలోని శ్రీ మహాకాళి దుర్గ మాత అమ్మవారికి బోనాల సమర్పించారు.. ఉదయం శ్రీ సరస్వతి శిశు మందిర్ నుండి భాజా భజంత్రీలతో అమ్మవారి చిత్రపటం తొట్టెల పూజా సామాగ్రిని భాజా భజంతులతో పురవీధుల గుండా ఊరేగింపుగా గడికోటకు చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. సాయంత్రం మహిళలు భక్తులు అధిక సంఖ్యలో గడికోటలో అమ్మవారికి బోనాలు సమర్పించారు.. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామగ్రామాన ఘనంగా బోనాల మహోత్సవ సంబరాలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ ఆషాఢమాసం ను పురస్కరించుకుని ఆదివారం నాడు రాయికోడ్ మండలంలోని నల్లంపల్లి, జాంబిగి(కె),సింగీతం గ్రామాల్లో పోచమ్మ తల్లికి, మటూర్ గ్రామంలో ఉరడమ్మకు అభిషేకం,ప్రత్యేక పూజాకార్యక్రమాలు చేసిన అనంతరం భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం పోసి నైవేద్యాలు పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు,తదనంతరం డప్పుచప్పుళ్ల నడుమ శివసత్తుల పునకలు,పిల్లలు,పెద్దలు,యువకుల నృత్యాల నడుమ పురవీధులగుండా ఊరేగింపుగా వచ్చి మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించారు, ఈ సందర్భంగా ఆలయ సన్నిధలలో గ్రామస్తులు అన్నప్రసాదాలు వితరణ గావించారు. యొక్క కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిటిసి పండరి కి మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మక్సుద్ గారికి శాలువతో సన్మానించారు.

## బొల్లారంలో నేడు విద్యుత్ అంతరాయం

### విద్యుత్ శాఖ ఏడిఈ మాధవరావు

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలోని పలు ఫీడర్లలో విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడిఈ మాధవరావు తెలిపారు. సోమవారం ఆయన బొల్లారంలో మాట్లాడుతూ... మున్సిపాలిటీలోని 33/11 కెవి సబ్ స్టేషన్ లో పరిధిలో గల ఫీడర్లలో మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మరమ్మత్తుల నేపథ్యంలో పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. విద్యుత్ అంతరాయానికి పారిశ్రామికవేత్తలు, గృహ యజమానులు సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి సహకారంతో రెండు డబుల్ రోడ్ల నిర్మాణానికి 42 కోట్లు మంజూరు

## - హర్షం వ్యక్తం చేస్తున్న మండలాల ప్రజా ప్రతినిధులు ప్రజలు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ రాయికోడ్ మునిపల్లి మండలంలోని రెండు డబుల్ రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ 42 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించినట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు తెలిపారు. మండలంలోని సింగీతం నుండి కోడూర్ వరకు తాటిపల్లి నుండి పెద్దలోడి మీదుగా క్యాసారం వరకు డబల్ రోడ్డు నిర్మించేందుకు ఈ నిధులను మంజూరు చేయించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఇరు మండలాల ప్రజాప్రతినిధులు మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి తన నివాసంలో కలిసి స్వీట్ తినిపించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ ఈ నిధులు మంజూరు చేయించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి సింగీతం ఔరంగానగర్ ఎన్కేపల్లి హస్నాబాద్ కోడూర్ తాటిపల్లి పెద్దలోడి పిల్లోడి కల్లపల్లి బేలూరు చిలపల్లి గార్లపల్లి మక్త క్యాసారం తదితర గ్రామాల



ప్రజలతోపాటు ఇరు మండలాల ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# సర్దన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....-ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్య సిబ్బందిని ఆదేశించారు.సోమవారం హవేలీ ఘన్పూర్ మండలసర్దన గ్రామం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సోమవారం క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందిస్తున్న తీరును కలెక్టర్ ఆరా తీశారు.ముందుగా సిబ్బంది హాజరు పట్టిక,ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు



అందుతున్న వైద్య సేవలుతదితర విషయాలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు పేషెంట్లతో మాట్లాడి ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారు...? అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ మెదక్ ఆసుపత్రుల పనితీరును మెరుగుపరిచి ప్రజల విశ్వాసాన్ని చూర గొంటున్నారని చెప్పారు.ముఖ్యంగా ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రసవాల సంఖ్య పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మందులు అన్నీ అందుబాటులో ఉ



ండేలా చూసుకోవాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పేషెంట్లకు మెరుగైన, నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించాలని కలెక్టర్ సూచించారు.
పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్యం అందించే విధంగా దృష్టి సారించాలని చెప్పారు.తనిఖీలో , ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# ఘనంగా ఊరడమ్మ తల్లికి బోనాలు శివ సత్తుల శిగాలు... డప్పు చప్పుళ్ళ ఆటలు



సంగారెడ్డి, మేజర్ న్యూస్ : సాంస్కృతిక సంప్రదాయంగా ఆశాడ మాసంలో గ్రామ దేవతలకు బోనాలు సమర్పించడం జరుగుతుంది. ఆశాడం మాసం పురస్కారించుకొని ఊరడమ్మ తల్లికి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బోనాలు సమర్పించారు. ఆదివారం మండల పరిధిలోని రాయిపల్లి (డి) గ్రామంలో ఉదయం నుంచి గ్రామస్థులు గ్రామ దేవతలకు అభిషేకం, ఓడి బియ్యం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పుర వీధుల గుండా మహిళలు బోనాలు తీస్తూ ఊరడమ్మ తల్లికి సమర్పించారు. అనంతరం మహిళలు పాటలు పాడుతూ అమ్మ వారికి మంగళ హారతులతో పూజలు నిర్వహించారు. ఈ బోనాల కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు, ప్రజలు పాల్గొన్నారు.

# గంజాయి స్వాధీనం



జహీరాబాద్ మేజర్ న్యూస్: నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం నాడు మధ్యాహ్నం 1200 గంటలకు దిగ్వాల్ గ్రామ శివారులోని నయారా పెట్రోల్ పంప్ ముందు వాహనాలు తనిఖీ చేయగా ఒక స్ప్లెండర్ బైక్ నెం ఏపీ 23 ఏయం 6521 గల దాన్ని ఆపి తనికి చేయగా బైక్ రైడర్ మంగలి రవీందర్ తండ్రి మాణిక్ నివాసం డప్పూరు గ్రామం న్యాల్కల్ మండల్ అనునతడి వద్ద 400 గ్రాముల ఎండు గంజాయి లభించింది.సతీష్ సిప్ కోహిర్ పిఎస్ కేసు నమోదు చేసి నిందితున్ని జ్యుడీషియల్ రిమాండ్ తరలించినట్లు మీడియా తో తెలిపారు.

## బంగారు పతకాన్ని సాధించిన గీతం విద్యార్థిని సాహితి

**- పథకాన్ని అందజేసిన గీతం చైర్మన్ శ్రీభరత్, వైస్ చాన్సలర్ డీఎస్ రావు**

**- సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్ర వెంకటేశం ప్రేరణతో ఐఏఎస్ దిశగా ముందుకు...**

**- తల్లిదండ్రుల కల నెరవేర్చాలనే దిశగా సాహితి ప్రయత్నం**




పటాన్ చెరు మేజర్ న్యూస్...మధ్యతరగతి తల్లిదండ్రులు తమ పిల్లల కోసం కన్న కలలు నెరవేర్చాలని సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్ర వెంకటేశం ప్రేరణతో ఐఏఎస్ దిశగా ముందుకు సాగుతుంది ఓ యువతి. దీనిలో భాగంగానే సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు సమీపంలోని గీతం విశ్వవిద్యాలయంలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ పొలిటికల్ సైన్స్ విభాగంలో సాహితీ బంగారు పతకాన్ని సాధించింది. దీన్ని గీతం చైర్మన్ శ్రీభరత్, వైస్ చాన్సలర్ డీఎస్ రావుల చేతుల మీదుగా ఈ పతకాన్ని అందుకుంది. జనగాం జిల్లా ఓబుల్ కేశ్వాపూర్ కు చెందిన రాఘవరెడ్డి టీవీ9 ఛానల్ లో పటాన్ చెరు నియోజకవర్గం స్టింగర్ గా పని చేస్తున్నారు. భార్య లక్ష్మి అంగన్వాడీ టీచర్ గా సేవలందిస్తుంది. వీరికి ఉన్న ఇద్దరు పిల్లల్లో సాహితీ తల్లిదండ్రుల కష్టాన్ని చూసి ఉన్నతంగా ఎదగాలని కృషి చేస్తుంది. దీనిలో భాగంగానే తాను చదివిన బ్యాచిలర్ ఆర్ట్స్ లో గోల్డ్ మెడల్ సాధించింది. సీనియర్ ఐఏఎస్ బుర్రా వెంకటేశం ప్రేరణతో ప్రజలకు సేవలు అందించేందుకు సివిల్ సర్వీస్ ను ఎంపిక చేసుకుని దానికి తర్ఫీదు పొందుతుంది. సివిల్స్ కోసం మరింత కష్టపడి తల్లిదండ్రుల ఆశను నెరవేర్చి పేద ప్రజలందరికీ సేవలందిస్తానని సాహితి చెబుతోంది.

## 11 మొబైల్ ఫోన్లు రికవరీ బాధితులకు అందజేత



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్: పెద్దశంకరంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న 11 మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వార ట్రేస్ చేసి రికవరీ చేసి పోగొట్టుకున్న వారికి వారి పోన్లు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో అందజేసినట్లు ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపారు. ఇకముందు ఎవ్వరైన తమ మొబైల్ పోన్లు పోగొట్టుకున్నట్టయితే ఐఎంఈఐ నంబర్ ద్వారా పిర్యాదు చేసినచో పోగొట్టుకున్న ఫోన్ తిరిగి పొందవచ్చున్నారు. ప్రజలు ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# మాజీ ఎంపీపీ మనోజ్ రెడ్డి కుటుంబాన్ని

## పరామర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



కొండాపూర్, మేజర్ న్యూస్: మాజీ ఎంపీపీ పట్లోళ్ల మనోజ్ రెడ్డి . తండ్రి పట్లోళ్ల నారాయణరెడ్డి గారు గత శుక్రవారం కన్నుమూశారు. ఆయన మరణంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. శనివారం నారాయణరెడ్డి గారి అంత్యక్రియలు స్వగ్రామమైన మారేపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ సోమవారం మనోజ్ రెడ్డి. భాస్కర్ రెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని తెలిపారు . బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు విట్టల్. ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి శివన్నగూడెం మాజీ సర్పంచ్ వినోద్ నాయక్ పాల్గొన్నారు.

# ఇటీవల మృతి చెందిన కుటుంబాలను

## పరామర్శించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



కొండాపూర్ మేజర్ న్యూస్ కొండాపూర్ మండలంలోని మారేపల్లి , గంగారం, తమ్మలిభాయి తండా, హరిదాస్ పూర్ గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కుటుంబాలను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పరామర్శించారు . వారి కుటుంబాలకు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ధైర్యం చెప్పారు.ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తను అండగా ఉంటానని భరోసా కల్పించారు.


మారేపల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ మనోజ్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా నేడు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించారు. గంగారం బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. హరిదాస్ పూర్ గ్రామంలో బి ఆర్ ఎస్ మాజీ ఎమ్ పి టి సి సత్యాగౌడ్ మనవరాలు ఇటీవల అకాల మరణం చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. తమ్మలిభాయి తండా బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చక్ర నాయక్ మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు విటల్, గోవర్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పాండురంగం, పి ఎ సి ఎస్ చైర్మన్ రాజు, రుక్మొదిన్ , నాగయ్య, ఇంద్రారెడ్డి, రామచంద్రయ్య, మల్లా గౌడ్ ,మోహన్ గౌడ్, షఫీ, వినోద్, కుమార్ , అంజిరెడ్డి, ప్రభూ స్వామి, అంజిరెడ్డి, రవీందర్, శేఖర్ పాల్గొన్నారు.

# అక్రమాలపై ఉత్తర్వులు... కానీ చర్యలెక్కడ?

**✦ థాయిలాలు పొంది చేతులు దులుసుకున్న తహసిల్దార్... అధికారులు చూస్తూ ఉండగానే నిర్మాణాలు కొనసాగుతున్నాయి!**

సంగారెడ్డి మేజర్ న్యూస్: సాక్షాత్తు కమిషనర్ ఉత్తర్వులు ఉన్నా... నిబంధనల పేరుతో చట్టాన్ని చేతివేళ్లపై తిప్పుకుంటూ సంగారెడ్డి పట్టణం బైపాస్ రోడ్డుపై సర్వే నెం.374లో అక్రమ నిర్మాణాలు బలంగా కొనసాగుతున్నాయి.

తప్పు సమాచారం ఆధారంగా అనుమతులు పొందిన ఇంటికి సంబంధించి, మున్సిపల్ కమిషనర్ ఉత్తర్వు నెం. G1/0611/2024, తేదీ 03-02-2025 ప్రకారం ఇంటి నంబరు, అనుమతులు పూర్తిగా రద్దు చేశారు. అయినప్పటికీ ఇప్పటికే ఐదు నెలలు గడిచినా, ఎం.పి.డీ.ఓ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రాంగణంలో నిర్మాణాలు శరవేగంగా జరుగుతుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


To,
Sri. Ponnam Eshwara Rao
H.No. 4-8-1134/2/2
Manjeera Nagar, Sangareddy
COMMISSIONER
SANGAREDDY MUNICIPALITY


OFFICE OF THE SANGAREDDY MUNICIPALITY
ISSUED UNDER RTI ACT

**బెనిఫిట్ తీసుకుని వెళ్లిన గత తహసిల్దార్... బాకీ బాధ ఎవరిదీ?**

స్థానికుల ఆరోపణల ప్రకారం, అప్పటి తహసిల్దార్ "థాయిలాలు" పొంది తప్పు నివేదిక ఇచ్చినట్లు చెబుతున్నారు. అనుమతులు రద్దైన తరువాత కూడా చర్యలు తీసుకోకుండా మున్సిపల్ రెవిన్యూ అధికారులు మౌనంగా తలదాచుకుంటున్నారు. ప్రజలు పదేపదే ప్రజావాణిలో వినతిపత్రాలు ఇచ్చినా, విచారణ పేరుతో కాలయాపన మాత్రమే జరుగుతోందని విమర్శిస్తున్నారు.

"కనిపించేదంతా కట్టుకుపోతే... కమిషనర్ ఉత్తర్వుల విలువ ఏంటి?", "అధికారులు లేకుండా ఎవరు నిర్మాణాలు చేయగలరు?" అని స్థానికులు ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రశ్నిస్తున్నారు.

**చర్య తీసుకోకపోతే ప్రజా పోరాటం తప్పదు!**

రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఇప్పటికైనా మేలుకోకపోతే, ఈ అక్రమ నిర్మాణాలు పట్టణ అభివృద్ధికి, చట్టపరిపాలనకు ప్రమాదకరం అవుతాయని,



బాధ్యతలేర్పడే ముందే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. "చట్టాన్ని గౌరవించని అధికారులే లబ్దిదారులైన పరిస్థితి వచ్చింది. విచారణ పేరుతో కాలయాపన చేసినవాళ్లపై చర్య తీసుకోకపోతే, ప్రజలు చొరవ తీసుకుని పోరాటం ప్రారంభిస్తారు," అని హెచ్చరిస్తున్నాం

# మాంసం విక్రయాల్లో వి చిలవిడితనం... ఆరోగ్యాలతో చెలగాటం!

**– నిద్ర భక్తులయిన అధికారులు – వానాకాలంలో ముప్పు మిగిలినదే!**

సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణం సహా జిల్లాలోని పలు ప్రాంతాల్లో మాంసం విక్రయాలు ప్రజల ఆరోగ్యాలను సవాల్ చేస్తూ నిర్లక్ష్యంగా కొనసాగుతున్నాయి. రహదారుల పక్కన, మురుగు కాలువల వద్ద... పరిశుభ్రత లేని ప్రాంతాల్లో... ఏ నియంత్రణ లేకుండా బజార్లు నడుస్తున్నాయి. దుమ్ము, ధూళి, ఈగలు, చెత్త మధ్య అమ్మకాలు జరుగుతున్నా అధికారుల శ్వాస మారడం లేదు!

ప్రతి వీధిలోనూ కాసేపు తిరిగితే కనబడే దృశ్యం ఇదే ం మేకలు వదిలిన చోటనే మాంసం విక్రయాలు. ఎక్కడైతే పందులు తిరుగుతాయో, అక్కడే కత్తులు దూస్తున్నాయి. ఈ దృశ్యాల్ని చూస్తూ నిత్యం మాంసం తీసుకెళ్తున్న ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదంలో ఉన్నారు. వానాకాలం వచ్చిన నేపథ్యంలో, ఇటువంటి పరిస్థితులు మరింత ప్రమాదకరం.

**చర్యలు తీసుకోకపోతే... వ్యాధుల భూతం తట్టుకోలేం!**

పట్టణాల్లో మాంసం విక్రయాలకు సంబంధించి విధిగా కౌంటర్లు ఉండాలి, వైద్య ధృవీకరణ తప్పనిసరి, పరిశుభ్రతపై నిబంధనలు పాటించాలి. కానీ ప్రస్తుతం దీనికి అక్షరాలా వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు విక్రయదారులు. ఇక ఆహార భద్రత శాఖ, మున్సిపాలిటీలు, జిల్లా అధికారులు చూస్తూ ఊరుకుంటున్నారు.

**"తనిఖీలు చేస్తాం" అంటున్న అధికారిణి**

ఈ సమస్యపై స్పందించిన ఆహార భద్రత, తనిఖీల జిల్లా అధికారిణి అమృత శ్రీ మాట్లాడుతూ,

"పరిశుభ్రమైన ప్రదేశాల్లోనే మాంసం విక్రయించాలి. ప్రజా ప్రాంతాల్లో మేకలు, మాంసం కలిసి ఉండకూడదు. వైద్య ధృవీకరణ లేని మాంసం విక్రయిస్తే చర్యలు తప్పవు. త్వరలో సమగ్ర తనిఖీలు చేపడతాం," అని తెలిపారు.


**ప్రజల ప్రాణాలకు ధర ఎంత?**

ప్రజలు ప్రశ్నిస్తున్నారు "రోగాలు వచ్చిన తర్వాతే అధికారులు కళ్ళు తెరచుకుంటారా?" అధికారులు ఇప్పటికైనా నిద్ర మేలుకుని, పట్టణవ్యాప్తంగా పరిశుభ్రత, నియమ నిబంధనలపై దృష్టి పెట్టకపోతే... ఆరోగ్య విపత్తు తప్పదన్నది నిపుణుల హెచ్చరిక.

# వోక్సన్ యూనివర్సిటీలో విద్యార్థి ఆత్మహత్య

## – ఉరివేసుకుని మృతి చెందిన రిషికేశ్

## – సెల్ఫీ వీడియో దొరకినట్లు సమాచారం



సంగారెడ్డి,మేజర్ న్యూస్: సంగారెడ్డి జిల్లాలోని ఆందోల్ నియోజకవర్గం సంబంధించిన మునిపల్లి మండలం కంకోల్ పరిధిలోని వోక్సన్ యూనివర్సిటీ క్యాంపస్‌లో రిషికేశ్ (19) అనే విద్యార్థి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతను ఆర్కిటెక్చర్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. మృతుడు హైదరాబాద్ సరూర్‌నగర్‌కు చెందినవాడు. ఆత్మహత్యకు ముందు రిషికేశ్ సెల్ఫీ వీడియో తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# పేదలు సాగు చేస్తున్న భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర

## – సిపిఐ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి దశరథ్




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : పేదలు సాగు చేసుకుంటున్న భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భూములను సేకరించడం సమంజసం కాదని కొండాపూర్ మండలంలోని తొగార్పల్లి, మహ్మదాపూర్, మునిదేవుని పల్లి గ్రామాలలోని సర్వే నెంబర్ : 418, 44 ఎకరాలు, సర్వే నెంబర్ : 22, 311 ఎకరాలు, సర్వే నెంబర్ : 92, 293ఎకరాలు, సదాశివపేట మండలంలోని ఆరూర్ లో అసైన్డ్ భూములను గత 50 సంవత్సరాలుగా ఆ గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ పేద ప్రజలు సాగు చేసుకుంటున్నారని సిపిఐ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సిహెచ్.దశరథ్ అన్నారు. సోమవారం సదాశివపేటలోనీ సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసీన సమావేశం లో సిపిఐ జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సిహెచ్. దశరథ్ మాట్లాడుతూ రైతులకు ఆ భూములపై యాజమాన్య హక్కులు కూడా ఉన్నాయి, స్వయానా ప్రభుత్వాలే పాస్ బుక్కు లను కూడా ఇష్యూ చేశాయి. కానీ ఇప్పుడు ప్రజా పాలనా గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని ఓర్చుకోలేక తొగర్పల్లి, మందాపూర్, మునిదేవుని పల్లి గ్రామాల్లోని సుమారు 200 మంది రైతుల నుంచి 648 ఎకరాల భూమిని ప్రభుత్వం పెట్టుబడిదారులకు చౌకగా అప్పనంగా అమ్మి కట్ట బెడుతోంది. ఇతర అవసరాల నిమిత్తం గ్రామాల్లో ప్రభుత్వ భూములను లేకుండా చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న కుట్రలను గ్రామాల్లోని రైతులు ప్రజలు తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. తొగర్పల్లిలో అయితే గత 15 సంవత్సరాల క్రితమే ఈ భూమిని ఇళ్ల స్థలాల పేర తీసుకొని ఇప్పటివరకు ఒక్కరికి కూడా ఇంటి జాగా ఇవ్వలేదు, ఇల్లు నిర్మించి కూడా ఇవ్వలేదు, ఇది కూడా గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వమే చేసింది. దీని ద్వారా స్థానిక ఎస్సీ, బీసీ పేద రైతాంగం నష్టపోతుంది అంతేకాకుండా దేశంలో రెండు శాతం భూమి కలిగిన దళితుల జీవనాధారమైన అసైన్డ్ భూములను లాక్కోవడమే ప్రజా పాలన అని అనాలా లేదంటే పెట్టుబడిదారులకు వత్తాసు పలికే పెట్టుబడి దారుల కాంగ్రెస్ పాలన అనాలా అన్నట్టుగా కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తీరు ఉందని వెంటనే సిఎం స్పందించి భూములను రైతులకే ఇవ్వాలి లేకుంటే పెద్ద ఎత్తున ఎస్సీ, బీసీ పేద రైతులను సమీకరించి పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే. విష్ణువర్ధన్ రెడ్డి, బికేఎంయు జిల్లా కార్యదర్శి తాజొద్దిన్, ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షఫీ అహ్మద్, లింగం తదితరులు పాల్గొన్నారు.

# సెంట్ ఆంటోనీ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ సంబరాలు

సంగారెడ్డి మేజర్ న్యూస్ : సదాశివపేట సెయింట్ ఆంథోనీ పాఠశాలలో బోనాల పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులు బోనాలతో, ఆటపాటలతో అందరినీ ఆకట్టుకున్నారు. పోతురాజుల సందడి, పాఠశాల ఆవరణంలో పూర్తి బోనాల జాతర హడావిడితో నిండిపోయింది. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేకమైనటువంటి బోనాల పండుగ గురించి మన సంస్కృతి, సాంప్రదాయాలకు విలువలనిస్తూ మన పండుగలని, వాటి ఆచారాలని పిల్లలకి తెలిసే విధంగా ఇలాంటి కార్యక్రమాలు చేయడం ముఖ్యమని తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ ఆనంద్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు చిన్నప్పటి నుంచే సంస్కృతి, సాంప్రదాయలు, ఆచారాలు తెలిపే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ప్రతి పాఠశాలలో నిర్వహించాలని ఉపాధ్యాయులకు విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.



ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో అంబరాన్నంటిన బోనాల సంబురాలు

**- ఆలరించిన పోతురాజుల విన్యాసాలు - కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు చదువులలో సాంస్కృతిక కార్యక్రమాలలో మొదటి స్థానం.**

**- కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజేష్**



పటాన్ చెరు మేజర్ న్యూస్...,పటాన్ చెరు మండలం ముత్తంగి మున్సిపాలిటీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బోనాల సంబరాలు అంబరానంటాయి. స్కూల్లో ఆషాడమాసం అమ్మవారి బోనాల పండుగను

కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజేష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలిసి అంగరంగ వైభవంగా నిర్వహించారు, అనంతరం వారు మాట్లాడుతూ అందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పటాన్ చెరు మండలం ముత్తంగి మున్సిపాలిటీ లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ని ప్రారంభించి రోజు నుండి ఈరోజువరకు ప్రతి సంవత్సరం ఆషాడ మాసం బోనాల పండుగను స్కూల్ తరఫున ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో వచ్చే అమ్మవారి బోనాల జాతరను చాలా ప్రత్యేకంగా నిర్వహిస్తామని, విద్యార్థులు పోతు రాజుల వేషాలతో విద్యార్థినిలు బోనాలు ఎత్తుకొని డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా బయలుదేరి పోచమ్మ గుడిలో అమ్మవారికి బోనం సమర్పించుకొని మొక్కుబడులు చెల్లించు కుంటామన్నారు. ఆ పోచమ్మ తల్లి దయతో మా విద్యార్థులు చదువులలో



మంచి ఉత్తీర్ణత సాధించే విధంగా అమ్మవారిని వేడుకున్నట్లు, అమ్మ దయ అందరి పైన ఉండాలని కోరుకుంటున్నట్టు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వైన్స్ షాప్ తనిఖీ చేసిన ఎక్సైజ్ అధికారులు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ, రేణుక వైన్స్ లను సోమవారం రామాయంపేట ఎక్సైజ్ ఎస్ఐ విజయ్ సిద్ధార్థ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైన్స్ దుకాణాలలో పలు రికార్డులను పరిశీలించారు. మద్యం దుకాణాలలో ఎమ్మార్పీ ధరలకే మద్యాన్ని విక్రయించాలన్నారు. ఎక్కువ ధరలకు విక్రయించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రోజువారి స్టాక్ ను రిజిస్టర్ లో పొందుపరచాలన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోహన్ నాయక్



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రానికి చెందిన బెల్ల సిద్ధరాములు ఇటీవల గుండెపోటుతో మరణించారు. అలాగే కొమ్మట శ్రీధర్ అప్పుల బాధతో జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి మరణించడంతో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ నాయక్, ఇరువురి కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 5వేల చొప్పున 10 వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 25 కిలోల బియ్యాన్ని అందించారు. నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటానని మోహన్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులుపంజా మహేందర్,నసీరుద్దీన్,జిట్టి మారుతి,వై. వెంకటేశం,లింగం గౌడ్,పట్టణ అధ్యక్షుడు బాబు,మోహన్ రెడ్డి,బోయిని చంద్రం,సురా రాములు,గరుగుల శ్రీనివాస్, సామల మహేష్,సుధాకర్, వినోద్ నాయక్,రాజు నాయక్, భూమా గౌడ్, అబ్దుల్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు మహోత్సవం

జిన్నారం మేజర్ న్యూస్:ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని బొల్లారం మున్సిపల్ పరిధిలో గల పెద్దమ్మ ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం సాయంత్రం పలహారం బండి ఊరేగింపు మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వీధుల్లో డప్పు దరువు, డీజే సౌండ్లతో హోరెత్తించి పెద్ద ఎత్తున శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం అమ్మవారి సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పలహారాన్ని సమర్పించారు. ఊరేగింపు కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక యువత, మహిళా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు

**- కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.అరుణా బాయి**




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : స్థానిక ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల,సంగారెడ్డి వారు ఉన్నత విద్యాశాఖ ఆదేశాలనుసారము 2025 – 26 విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరడమైనది . అతిథి ఆధ్యాపకులుగా బోధించేందుకు అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.అరుణా బాయి ఒక ప్రకటనలో తెలియజెసారు. కంప్యూటర్ సైన్స్, తెలుగు,వృక్షశాస్త్రం, వాణిజ్య శాస్త్రం, ఇంగ్లీష్, రాజనీతి శాస్త్రం (ఉర్దూ మీడియం), చరిత్ర (ఉర్దూ మీడియం) విభాగాల్లో ఖాళీలు ఉన్నాయని తెలిపారు. జులై 22వ తేదీ లోగా కళాశాలలో సంబంధిత సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కలిగి 55 శాతం మార్కులను పొంది ఉండాలని,ఎస్సీ, ఎస్టీ లకు 50 శాతం మరియు నెట్/ సెట్/ పీహెచ్డీ అదనపు అర్హతలు కలిగిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడును. మరిన్ని వివరాలకు కళాశాలలో సంప్రదించాలని ప్రిన్సిపల్ సూచించారు.

# కొడుకుతో సహా వివాహిత అదృశ్యం



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్: పెద్దశంకరంపేట పట్టణానికి చెందిన వివాహిత మహిళ శ్రీలత (25) తన కుమారుడు శివ (5) తో సహ అదృశ్యమైనట్టు ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెద్దశంకరంపేట పట్టానానికి చెందిన లింగయపల్లి బూదెమ్మ తన ఒక్కగానొక్క కూతురు శ్రీలతను ఏడేళ్ల క్రితం మండలపరిధిలోని ఉత్తులూర్ గ్రామానికి చెందిన సాయిలుతో వివాహం జరిపించింది. భర్త సాయిలు రెండు సంవత్సరాలుగా ఇంటికి రావడం లేదన్నారు. తన కూతురు, మనవడు తన దగ్గరే ఉండికలిసి జీవిస్తుందన్నారు.. గతనెల 8న ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో శ్రీలత తన కుమారుడిని తీసుకొని వెళ్లిపోయిందన్నారు. బంధు మిత్రుల వద్ద విచారించి ఎక్కడ శ్రీలత జాడ తెలియక పోవడంతో సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో తల్లి బూదేమ్మ పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నరూ.

# బాధిత కుటుంబానికి

**ఎల్ఓసి అందజేత..**



రామాయపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన మనుబోతు మైసమ్మ, కు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో 2 లక్షల50 వేల ఎల్ఓసి మంజూరు అయ్యింది. ఈ మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జెల్ల లక్ష్మణ్ గౌడ్, చేతుల మీదుగా బాధితుని ఎల్ఓసిని అందజేశారు. ఎల్ఓసికి సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావు,కు కృతజ్ఞతలు తెలిపారు.

# అనిల్ మరణానికి ఆస్తి తగదాలే ముఖ్య కారణం

## -స్వాధీనం చేసుకున్న నాటు తుపాకీ -పట్టుబడ్డ ఐదుగురు నిందితులు -పరారీలో ఇద్దరు




కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా, కుల్చారం మండలం, పైతర గ్రామానికి చెందిన మరెళ్ళి అనిల్‌ను 2025 జులై 14 సాయంత్రం 8:07 గంటల సమయంలో వరిగుంతం వద్ద సబ్‌స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి చంపిన ఘటనలో కుల్చారం పోలీస్ స్టేషన్‌లో క్రైం నెం. 111/2025 కింద భారతీయ న్యాయ సంహిత (బి ఎన్ ఎస్) సెక్షన్ 103(1), ఆర్మ్స్ యాక్ట్ సెక్షన్లు 25(1), 27 కింద కేసు నమోదు చేయబడింది.

**1. అనిల్ కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు.**

, మారెల్లి ఆనంతి( అంతయ్య,) తండ్రి పొచయ్య, వయస్సు: 55 సంవత్సరాలు, కులము ఎస్‌సి మాదిగ, వృత్తి: వ్యవసాయం, గ్రామం: పైతర, కుల్చారం మండలం, మెదక్ జిల్లా.పోలీస్ స్టేషన్ కు వచ్చి, తన పెద్ద కుమారుడు మారెల్లి అనిల్ (మృతి చెందిన వ్యక్తి), వయస్సు 29 సంవత్సరాలు, 14.07.2025 ఉదయం 09:30 గంటల సమయంలో టీఎస్ 08ఎఫ్ డి1122 నంబరు గల బెంజ్ కారు లో హైదరాబాద్ వెళ్లినట్టు తెలిపారు. అదే రోజున సాయంత్రం 20:15 గంటల సమయంలో తన చిన్న కుమారుడు ఫిర్యాదుదారునికి ఫోన్ చేసి, వరిగుంటం సబ్‌స్టేషన్ వద్ద, మెదక్ – జోగిపేట్ రోడ్డులో అనిల్ పై గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపినట్టు సమాచారం ఇచ్చాడు. అనిల్ తీవ్ర గాయాలతో రక్తస్రావం అవుతున్న స్థితిలో కనిపించగా, అతన్ని తక్షణం కేర్ హాస్పిటల్, మెదక్ కు తరలించారు. అక్కడి నుండి ప్రభుత్వ ఆసుపత్రి, మెదక్ కు రిఫర్ చేయగా, అక్కడ 21:00 గంటలకు వైద్యులు మృతుడిగా ప్రకటించారు.

**2 .పోలీస్ ఎంక్వయిరీ నిమిత్త**

మెదక్ ఎస్పీ శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆద్వర్యం లో, అడిషనల్ ఎస్పీ. – మహేందర్ పర్యావేక్షణలో, (2) డి.ఎస్.పి, (5) సీఐ మరియు (7) ఎస్సై లతో ఏడు (7) ప్రత్యేక బృందాలను, ఏర్పాటు చేసి ఏవిధమైన ఆధారాలు లేని కేసును చేదించిన సంఘటన

**3. కేసు వివరాలు:**

ఈ కేసులో మొత్తం ఏడుగురు నిందితులు ఉన్నారు:

ఏ 1.సోమన్నగిరి రవీందర్ రెడ్డి, తండ్రి: కృష్ణారెడ్డి, వయస్సు: 57 సం. రాలు, కులం: రెడ్డి, వృత్తి: పోలిటిషియన్ మరియు బిల్డర్, గ్రామం: పైతర, కుల్చారం మండలం.

ఏ 2. పడేపు నాగరాజు, తండ్రి: యాదగిరి, వయస్సు: 43 సం. రాలు, కులం: పద్మశాలి, వృత్తి: వ్యాపారం, గ్రామం: రంగంపేట్, కుల్చారం మండలం, మెదక్ జిల్లా, ప్రస్తుతం: సూరారం కాలనీ. (గ్యారేజ్ యజమాని).

ఏ 3. పడేపు నాగభూషణం, తండ్రి: యాదగిరి, వయస్సు: 40 సం. రాలు, కులం: పద్మశాలి, వృత్తి: డ్రైవర్, గ్రామం: రంగంపేట్, కుల్చారం మండలం, మెదక్ జిల్లా, ప్రస్తుతం: మేడ్చల్ మండలంలోని మునీరాబాద్. (ఏ–2 నాగరాజు సోదరుడు.)

ఏ 4. షబుద్దీన్, విజయవాడకు చెందినవాడు మరియు గ్యారేజ్ కార్మికుడు.

ఏ 5. ఎండీ ఫరీద్, తండ్రి: షబుద్దీన్, వయస్సు: 32 సం. రాలు, కులం: ముస్లిం, వృత్తి:( డీసీఎం) డ్రైవర్, గ్రామం: రంగంపేట్, కుల్చారం మండలం, మెదక్ జిల్లా. (గ్యారేజ్ కార్మికుడు).

ఏ 6. చిన్న, విజయవాడకు చెందిన షబుద్దీన్ స్నేహితుడు.

ఏ 7. తలారి అశోక్, తండ్రి: పరమేష్, వయస్సు: 23 సం. రాలు, కులం: ముదిరాజ్, వృత్తి: డ్రైవర్, గ్రామం: టేక్మాల్ గ్రామం మరియు మండలం, మెదక్ జిల్లా.

**4.పూర్తి వివరాలు:**

✔ నిందితులు ఏ–1 రవీందర్ రెడ్డి, ఏ–2 నాగరాజు మరియు ఏ–3 నాగభూషణం ౦ ఈ ముగ్గురికీ మృతుడైన అనిల్‌తో వ్యక్తిగత శత్రుత్వం ఉండేది. అతనిని తొలగించాలన్న ఉమ్మడి ఉద్దేశంతో, మిగిలిన నిందితులతో కలిసి హత్యకు కుట్ర పన్నారు,

**ఏ 1–రవీందర్ రెడ్డి, అనిల్ ల మధ్య విభేదాలకు కారణాలు:**

✔ మొదట్లో మృతుడు అనిల్, ఏ–1 రవీందర్ రెడ్డి మరియు అతని స్వర్గీయ భార్య లక్ష్మి కి చాలా సమీప సహచరుడిగా అనేక సంవత్సరాలు పనిచేశాడు. లక్ష్మి 13.05.2021 నాడు కరోన సమయం లో అనారోగ్యంతో మరణించారు. మరణం తర్వాత కూడా కొంతకాలం రవీందర్ రెడ్డికి అనుబంధంగా ఉన్నాడు.

✔ అనంతరం, అనిల్ రవీందర్ రెడ్డి నుండి 25 సంవత్సరాల లీజుకి ఒక స్థలాన్ని తీసుకుని అందులో పెట్రోల్ బంక్ స్థాపించాడు. అదేవిధంగా, అనిల్ కుటుంబం కూడా రవీందర్ రెడ్డికి చెందిన భూమిని లీజుపై సాగు చేసేది.

✔ కానీ మూడు సంవత్సరాల క్రితం, అనిల్ భూమిని సాగు చేయడం ఆపేసి, ఇతరులు కూడా సాగు చేయకుండా నిరాకరించాడు. దీంతో ఆ భూమి పాడుగా ఉండిపోయింది.



✔ రవీందర్ రెడ్డి దీనిపై కోపంగా మారాడు. అనిల్ తన పరువు మంటగలగించేలా తప్పుడు ప్రచారం చేస్తూ, తనపై అనైతిక సంబంధాల ఆరోపణలు చేస్తూ ఉన్నాడని భావించాడు. కోపంతో ఆయన ఈ విషయాన్ని తన సన్నిహితుడైన ఏ–2 నాగరాజుతో చర్చించాడు.

✔ ఏ 1- రవీందర్ రెడ్డి భార్య లక్ష్మి యొక్క సంవత్సరికం రోజు అనిల్ గ్యాంగ్ అంతా తాగి వచ్చినారు, వారి ప్రవర్తన కూడా అభ్యంతరకరంగా ఉంది. ఈ విషయం లో ఏ 2–నాగరాజు మరియు ఏ 1- రవీందర్ రెడ్డి చర్చించుకోని బాధపడ్డారు.

ఏ 2–నాగరాజు, అనిల్ ల మధ్య విభేదాలకు కారణాలు:

✔ ఏ–2 నాగరాజుకి కూడా అనిల్‌పై ప్రతిష్టాత్మక కారణాలపై కోపం ఉండేది. ఇద్దరూ ఒకప్పుడు స్నేహితులు కాగా, రవీందర్ రెడ్డి కుటుంబం మార్గదర్శకత్వంలో రాజకీయాల్లో ప్రవేశించారు.

✔ అయితే, కాలక్రమేణా (ప్రత్యేకంగా నాగరాజు 2014%–%2019 కాలంలో వార్డు సభ్యుడిగా ఉన్నప్పుడు) రాజకీయ ప్రత్యర్థిత్వం తీవ్రంగా మారింది.

✔ ఇటీవల నాగరాజు సర్పంచ్ ఎన్నికలకు పోటీ చేస్తానని ప్రకటించినప్పుడు, అనిల్ మరియు అతని అనుచరులు నాగరాజును అవమానించి, అతనిని గెలిపించమని చెప్పారు.

✔ అంతేకాక, రంగంపేట గ్రామంలోని రవీందర్ ఇంటికి సంబందించిన ప్లాట్ ను నాగరాజు అమ్మకుండా అనిల్ అడ్డగించాడు. అలాగే, తన ప్రాభవంతో నాగరాజు తల్లి పేరిట మంజూరైన డబుల్ బెడ్‌రూం ఇంటి మంజూరును రద్దు చేయించగలిగాడు.

ఏ 3–నాగభూషణం, అనిల్ ల మధ్య విభేదాలకు కారణాలు:

✔ మృతుడు అనిల్, కరోన సమయంలో ఏ 3–నాగభూషణం నుండి ₹6,00,000 ఋణంగా తీసుకున్నాడు. కానీ తిరిగి చెల్లించలేదు.

✔ అంతేకాకుండా, అనిల్ ౦ నాగభూషణం కు ఉన్న అనారోగ్య సమస్యలను బహిరంగంగా వెల్లడిస్తానని బ్లాక్‌మెయిల్ చేశాడని ఆరోపణ ఉంది.

✔ వ్యక్తిగతంగా సాగుతున్న ఈ వివాదాలు, అవమానాలు మరియు ప్రతీకార భావనలతో విసిగి పోయిన ముగ్గురు ప్రధాన నిందితులు ౦ అనిల్‌ను హత్య చేయడమే తుది పరిష్కారమని తేల్చుకున్నారు.

ఏ 2–నాగరాజు ఆదేశాలతో, నిందితుడు ఏ–5 ఫరీద్, తనకు పరిచయం ఉన్నటువంటి బీహార్ కు చెందిన వ్యక్తి సచిన్ కుమార్ దగ్గరకు 27.06.2025 న హైదరాబాద్ నుండి పాట్నా (బిహార్)కు ఇండిగో విమానంలో ప్రయాణించాడు, విమానం దిగిన తర్వాత, నిందితుడు టోప్ నవాబ్‌గంజ్‌కు వెళ్లి అక్కడ సచిన్ కుమార్ నుండి ఒక తుపాకీని సేకరించాడు. ఆయుధాన్ని సేకరించిన తర్వాత, నిందితుడు ఏ 5–ఫరీద్ బిహార్‌లోని దానాపూర్ రైల్వే స్టేషన్ నుండి ట్రైన్‌లో ప్రయాణించి, తెలంగాణ రాష్ట్రంలోని జమ్మికుంట రైల్వే స్టేషన్ వద్ద దిగాడు. ఇది ఒంటరిగా ఉన్న స్టేషన్, కాబట్టి పోలీసుల కన్ను మరియు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద ఉండే భద్రతా తనిఖీలను తప్పించుకోవడానికి దీనిని ఎంచుకున్నాడు. ఆ తర్వాత నిందితుడు ఏ 2–నాగరాజు తన కారు ద్వారా ఫరీద్‌ను జమ్మికుంట రైల్వే స్టేషన్ వద్ద తీసుకుని మేడ్చల్‌లోని గ్యారేజ్‌కు తీసుకెళ్లాడు. గారేజ్ నందు ఏ 2- నాగరాజు తుపాకి ను మరియు (6) రౌండ్ లను భద్రపరిచినారు.

**అనిల్ చంపిన ప్లాన్ వివరాలు :**

-నిందితులు తమ ప్రణాళికను అమలు చేయడానికి తగిన అవకాశం కోసం వేచిచూస్తున్నారు. తేది: 13.07.2025 న, ఏ 2–నాగరాజు మరియు 4–షబ్బుద్దిన్, ఏ 6 చిన్న( డీసీఎం) లో గారేజ్ నుండి బయలు దేరి రెక్కి చేయు నిమిత్తం కౌడిపల్లి వచ్చారు, కౌడిపల్లి దగ్గర వాహనం పార్క్ చేయగా పోలీస్ వారు తీసివేయమని హెచ్చరించారు అక్కడి నుండి బయలుదేరి కిష్టాపురం రాంపూర్ మధ్యలో ఉన్న బేవద్ద వాహనం పార్క్ చేసి ఫరీద్ ఇచ్చే సమాచారం కోసం వేచి ఉన్నాము, ఆ రొజు నేరస్థులు ఎడుపాయల్లో తిని తర్వాత ఏ 4–షబ్బుద్దిన్, ఏ 6 చిన్న లు అక్కడే( డీసీఎం) లో పడుకున్నారు, ఏ 2–నాగరాజు తిరిగి గారేజ్ కి వెళ్ళాడు. తేది: 14.07.2025న, ఎ5–ఫరీద్, అనిల్ హైదరాబాద్ వైపుకు వస్తున్నాడని సమాచారం ఇచ్చిన తరువాత, వారు కార్యాచరణకు దిగారు. వచ్చిన సమాచారం ప్రకారం ఏ 4–షబ్బుద్దిన్, ఏ 6 చిన్న లను కౌడిపల్లి కి రమ్మని ఏ 2–నాగరాజుకూడా అక్కడికి వెళ్ళాడు. అక్కడ మృతుని చలనం పైన నిఘా పెట్టేందుకు వేచి చూసాడు. మృతుడు మార్గ మధ్యం లో తన అనుచరుదైఅన శేకర్ ను తీసుకొని బయలు దేరాడు. శేఖర్ అనే అనుచరుడితో కలిసి ఉంటే, ఆ రోజు డబ్బుతో పాటు ఒక ఆర్థిక సెటిల్మెంట్ జరగవచ్చని కుట్రదారులకు తెలుసు. ఏ 3–నాగభూషణం గుమ్మడిదల నుండి గాంధీభవన్ వరకు మృతుడిని అనుసరించి తిరిగి గుమ్మడిదల వద్ద మారుతి 800 కారు తో వేచి ఉన్నాడు. అక్కడ నుండి తన మిత్రుడు ఏ 7 అశోక్ కు ఫోన్ చేసి కార్ తీసుకురమ్మని చెప్పాడు. అశోక్ అక్కడికి స్విఫ్ట్ డిసైర్ కార్ (నెంబర్ టీజీ 08 టిజి 4481) తీసుకొని వచ్చాడు నిందితులు అందరు గుమ్మడిదల వద్ద మళ్లీ కలుసుకుని వేచివున్నారు. అదే రోజు సాయంత్రం 7: 00 ప్రాంతంలో మృతుడు గుమ్మడిదల చెక్‌పోస్టును దాటి వెళ్లాడు. అది గమనించిన ఏ 3–నా గభూషణం (మారుతీ కారులో), ఏ 4–షబ్బుద్దిన్, ఏ 5–ఫరీద్, ఏ 6–చిన్నా (స్విఫ్ట్ డిజైర్‌లో) మృతుడిని అనుసరించారు. మార్గమద్యం లో కౌడిపల్లిలో మృతుడు అనిల్, శేఖర్‌ను కారు నుండి అప్పాజీపల్లి లో దించేసాడు, తర్వాత బలేష్‌ను కూడా దించేసాడు. మృతుడు ఒంటరిగా ఉన్న సమయంలో, వారు అప్పాజీపల్లి సమీపంలో దాడి చేయడానికి ప్రయత్నించారు, కాని అప్పటికి పోలీస్ పెట్రోలింగ్ వాహనం (విజిబుల్ పోలీసింగ్) ఉండటంతో వెనక్కి తగ్గారు. అనంతరం వరిగుంతం గ్రామ శివారులోని సబ్‌స్టేషన్ సమీపంలో, నాగభూషణం తన మారుతీ కారుతో మృతుడి వాహనాన్ని అడ్డగించాడు. స్విఫ్ట్ డిజైర్ వెనుకన ఆగింది. మృతుడు తన వాహనాన్ని ఆపి, మారుతీ వాహనం తన ముందు ఎందుకు ఆగిందో చూడగానే, ఆ సమయంలో ఏ 4–షబ్బుద్దిన్ కారులోంచి దిగి తన దగ్గర గల పిస్టల్ సహాయం తో మృతుడిపైన నాలుగు రౌండ్లు కాల్పులు జరిపాడు. మృతుడు పారిపోవడానికి ప్రయత్నించినా విఫలమయ్యాడు. అతను ఎక్స్ లెటర్ నొక్కినప్పుడు, స్టీరింగ్‌పై నియంత్రణ కోల్పోయి రోడ్డుకు ఎడమవైపు వెళ్లి విద్యుత్ సబ్‌స్టేషన్ గేటును ఢీకొట్టాడు. అనిల్‌ను హత్య చేసి అతని వద్ద ఉన్న నగదును దోచుకోవడం ప్రధాన ఉద్దేశంగా పెట్టుకున్నారు, పోలీసులు ఈ కేసులో జోక్యం చేసుకున్నా కూడా, దీనిని దొంగతనంగా లేదా లాభార్థక హత్యగా ప్రదర్శించి దర్యాప్తును తప్పుదోవ పట్టించగలమన్న నమ్మకంతో వారు ముందుకు సాగారు. ఈ దాడి అనంతరం నిందితులు సంఘటన స్థలాన్ని వదిలి పారిపోయారు.

7. సీజ్ చేసిన వివరాలు:

నిందితులనుండి స్వాదిన పరుచుకున్న వాహనాలు, ఆయుదాలు మరియు సెల్ ఫోన్లు

1. షిఫ్ట్ డిజైర్ కార్ టీజీ 08 టీ 4481
2. మారుతి800 . ఏపీ 29 ఆర్ 6172.
3. టాటా టియాగో . టీఎస్ 07 ఎఫ్ ఈ 7888
4. డీసీఎం . టీఎస్ 08 యు డి 3409

**పూర్తి వివరాలు సేకరించిన పోలీస్ శాఖ**

ఎలాంటి ఆధారాలు లేని ఈ కేసును చేదించి నేరస్తులను గుర్తించి పథకం ప్రకారం పట్టుకుని అరెస్ట్ చేసిన జిల్లా ప్రత్యేక బృందాలను మెదక్ ఎస్పీ మరియు ఉన్నత అధికారులు ప్రశంసించారు. పోలీసు చర్యలు: కుల్చారం పోలీసులు ఈ కేసును తీవ్రంగా పరిగణించి, మిగిలిన నిందితులను అరెస్టు చేయడానికి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# శివన్నగూడెం గ్రామానికి అదనపు నిధులు

### - బస్సు సౌకర్యం కోసం విజ్ఞప్తి
### - మాజీ సర్పంచ్ వినోద్ నాయక్



కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల పరిధిలోని శివన్నగూడెం నూతన గ్రామ పంచాయతీకి అదనపు నిధులు మంజూరు చేయాలని, గ్రామ ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలని మాజీ సర్పంచ్ వినోద్ నాయక్ కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం నాడు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినోద్ నాయక్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం తగిన నిధుల మంజూరు అవసరమని, రవాణా సౌకర్యం లేక గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. స్పందించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని, అవసరమైన నిధులు కూడా మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్టు ఆయన తెలిపారు.

# బోనమెత్తిన కస్తూర్బా పాఠశాల



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో పాఠశాల ఎస్ ఓ సప్న ఆధ్వర్యంలో పాఠశాలలో బోనాల పండుగ సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనాల పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ సాంస్కృతిక సాంప్రదాయాలను నిత్యజీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను జరుపుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 25 నుండి అన్ని మండల కేంద్రాల్లో రేషన్ కార్డులు పంపిణీ

- యూరియా పక్కదారి పట్టకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి.
- సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.
- భారీ వర్షాల వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా అప్రమత్తంగా వ్యవహరించాలి.
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.... ఈ నెల 25 నుంచి ఆగస్టు 10వ తేదీ లోపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో రేషన్ కార్డుల పంపిణీ పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తదితరులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రేషన్ కార్డుల పంపిణీ, సాగునీటి వనరులు, ఎరువుల పంపిణీ పర్యవేక్షణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ తదితర అంశాలపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయని సీఎం వెల్లడించారు. గతంలో రేషన్ షాపులు, నిత్యావసర సరుకులపై ప్రజల్లో అంతగా ఆసక్తి ఉండేది కాదని అన్నారు. ప్రస్తుతం సన్న బియ్యం పంపిణీతో రేషన్ కార్డులకు విపరీతమైన డిమాండ్ పెరిగిందని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ఇది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ఈ నెల 25 నుంచి వచ్చే నెల ఆగస్టు 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. శాసనసభ్యులు, జిల్లా ఇంచార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో విధిగా పాల్గొనాలని సూచించారు. ప్రతీ జిల్లాలో ప్రణాళికాబద్ధంగా రేషన్ కార్డులు పంపిణీ అయ్యేలా కలెక్టర్లు సమన్వయం చేసుకోవాలని అన్నారు.ప్రతీ మండలంలో జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.వర్షాల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు.

జూన్ నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో సగటున 21 శాతం వర్షపాతం తక్కువగా నమోదైనప్పటికీ, గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అన్ని విభాగాలను అప్రమత్తం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా రైతులను, వివిధ వర్గాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలన్నారు.పోలీస్ కమిషనరేట్లకు సంబంధించిన ఉన్నతాధికారులు కూడా క్షేత్రస్థాయిలో ఉంటూ పరిస్థితులను పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాల్లో పిడుగుపాటుతో జరిగే నష్టాల వివరాలు సత్వరమే నమోదు చేస్తూ, బాధిత కుటుంబాలకు పరిహారం అందేలా చూడాలన్నారు.వర్షాల వల్ల ప్రజలు, ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లో అంటువ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్లకు



సూచించారు. పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆసుపత్రులను కలెక్టర్లు ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు.

కలెక్టర్లు ఖచ్చితంగా క్షేత్రస్థాయి పర్యటనలు జరపాలని సూచించారు.వర్షాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటికి సంబంధించి నీటి యాజమాన్య పద్ధతులను సమర్ధవంతంగా నిర్వహించేలా కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు.యూరియా నిల్వలకు సంబంధించి ప్రతీ ఎరువుల దుకాణం దగ్గర స్టాక్ వివరాలను బోర్డుపై తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్టాక్ వివరాలు ఆన్ లైన్ లో నిశిత పరిశీలన చేయాలని అన్నారు. ఎరువుల కొరత ఉన్నట్లు కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, నిజానికి రాష్ట్రంలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా సహా ఇతర ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎరువుల విషయంలో రైతులు ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి భరోసా కల్పించారు. అయితే యూరియా నిల్వలను ఇతర వ్యాపార అవసరాలకు మళ్లించకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యూరియాను పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దని అన్నారు.రైతుల ప్రయోజనాల కంటే తమ ప్రభుత్వానికి ఏదీ ముఖ్యం కాదని సీఎం స్పష్టం చేశారు.

ఎరువుల పంపిణీకి సంబంధించి ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఈ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) మాధురి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జిల్లా వైద్యాధికారిణి గాయత్రీ దేవి, డిసిహెచ్ఓ సంగారెడ్డి, ఇరిగేషన్ డి ఈ భీమ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వర్షాలు, వానాకాలం పంటల సాగు, సీజనల్ వ్యాధులపై అప్రమత్తత, రేషన్ కార్డుల పంపిణీ పురోగతి అంశాలపై హైదరాబాదు నుండి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : మెదక్ కలెక్టరేట్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదనవు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ డిఎం సివిల్ సప్లై నిత్యానంద్ ఈ ఇరిగేషన్ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ ఇతర జిల్లా అధికారులతో కలసి కలెక్టర్ పాల్గొన్నారు. వీడియో సమావేశం అనంతరం లికలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులతో రివ్యూ చేస్తూ.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాలను తూ చ తప్పకుండ జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు పాటించాలన్నారు జిల్లా లో ఉన్న ఫర్టిలైజర్ షాప్ లకు రెవిన్యూ, పోలీస్ అధికారులను నియమించే విధంగా వివరాలు ఇవ్వాలిసిందిగా వ్యవసాయ అధికారికి తెలిపారు రేషన్ కార్డు లు ఇంకా ఎన్ని పంపిణి చేయాలిసి ఉన్న వివరాలను ఇవ్వాలని సివిల్ సప్లై అధికారులకు తెలిపారు.ఇరిగేషన్ కి సంబందించి చెరువుల నీటి నిల్వల వివరాలను రోజువారీగా సమర్పించాలన్నారు. ఇరిగేషన్ అధికారుల అధిక వర్షాలు వరదల వల్ల గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొ అధిక వర్షాలు వరదల వల్ల చెరువులలో నిండి కట్టలు తెగే ప్రమాదం ఉండవచ్చునని ముందే గుర్తించి తద్వారా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని క్షేత్రస్థాయి పర్యటనలు చేసి ఫీవర్ సర్వే సమర్ధవంతంగా నిర్వహించాలని డయాగ్నస్టిక్ హబ్ నుండి రిపోర్టులు త్వరితన తెప్పించుకోవాలన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందాలనిఈ సందర్భంగా కలెక్టర్ వైద్యాధికారులకు వివరించారు.మున్సిపాలిటీలో శానిటేషన్ ఫాగింగ్ విషయంలో కలెక్టర్ తగు సూచనలు చేస్తూ మున్సిపాలిటీలో ఫాగింగ్ మిషన్లు వివరాలు ఫాగింగ్ సమర్థవంతంగా నిర్వహించాలని, తెలిపారు.వర్షాలకు సంబందించిఆర్డీ వో, తహసీల్దార్



లు అప్రమత్తం గా ఉండి... రోడ్ డ్యామేజ్ జరగకుండా.కాలువలు తెగకుండా...వరదల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు.